# పకడ్బందీగా వాహనాలు తనిఖీ చేయాలి

### కలెక్టర్ శశాంక

డోర్నకల్, అక్టోబర్ 18 : ఎన్నికల కోడ్ దృష్ట్యా వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ శశాంక సూచించారు. బుధవారం డోర్నకల్, ముల్కలపల్లి చెక్ పోస్టులను, ఉయ్యాలవాడ, వెన్నారం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డోర్నకల్ చెక్‌పోస్టుల వద్ద తనిఖీల సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. డోర్నకల్ చెక్‌పోస్టు కాకుండా అమ్మ పాలెం వద్ద వేర్వే రోడ్డు మార్గం ఉండడంతో గూగూల్ మ్యాప్ ద్వారా పరిశీలించి, రాత్రి సమయంలో అమ్మపాలెం నుంచి డోర్నకల్ వచ్చే బైపాస్ రోడ్డుకు ప్లే స్క్వాడ్ సిబ్బంది తనిఖీ చేపట్టాలన్నారు. అనంతరం ఉయ్యాల వాడ ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రం-165, 166ను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి మరుగుదొడ్లు, తాగునీటి, విద్యుత్ ఏర్పాట్లను చేయాలన్నారు. సిబ్బంది అసౌకర్యాలు కల్పించకుండా వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వెన్నారంలో ప్రభుత్వం పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు 251, 252ని పరిశీలించారు. వసతులు బాగున్నాయని తెలిపారు. అనంతరం ముల్కలపల్లి శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. ముల్కలపల్లి నుంచి తిరుమలాయపాలెం మండలానికి వెళ్లే మరో మార్గంకు ప్లైస్క్వాడ్ తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎంసీసీ నర్మద, ఆర్వో నర్సింహరావు, ఎంపీడీవో చలపతిరావు, డీటీ జర్పుల వీరన్న, సీఐ ఉపేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు నరేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.


డోర్నకల్ : ఉయ్యాలవాడలో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

**ఎలక్షన్ కమిషన్ జారీ ఆదేశాల అమలుకు అవగాహనతో ఉండాలి**

మహబూబాబాద్: ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఆదేశాలను పూర్తి స్థాయిలో అమలు పరిచేందుకు అధికారులు అవగాహనతో ఉండాలని కలెక్టర్ కే శశాంక అన్నారు. బుధవారం ఐడీవోసీలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనింగ్ బృందంతో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఎన్నికల ప్రత్యేకాధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రత్యేక అధికారులు, సిబ్బంది అమలు చేయాల్సిన అంశాలను ట్రైనింగ్ బృందం అవగాహన పరచాలని, అందుకు సంబంధించిన మెటీరియల్‌ను తయారు చేసుకుని ప్రతి ఒక్క అంశం పొందు పరచాలన్నారు. మాస్టర్ ట్రైనర్స్ ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ముందుగా శిక్షణ అధికారులు ఎలక్షన్ కమిషన్ కొత్తగా చేర్చిన అంశాలకు సంబంధించిన మ్యాన్యువల్‌లో నిశితంగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.


డోర్నకల్‌లో అథ్లెటిక్స్ విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## నిర్మల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

డోర్నకల్, అక్టోబర్ 18 : మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన అండర్-18 మెన్, ఉమెన్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో డోర్నకల్ మండలకేంద్రంలోని నిర్మల హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 800 మీటర్లలో కే ప్రణయ్ ప్రథమస్థానం, 1500 మీటర్లలో షర్మిల రాథోడ్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్మల హైస్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ లీనా, హెచ్‌ఎం థెరిస్సా, పీఈటీ సుధాకర్, ఉపాధ్యాయులు విజయ్‌జోసఫ్, విజయ్‌కుమార్, విద్యార్థులను అభినందించారు. డోర్నకల్ జైన్ భవనంలో భారత్ వీర్ వ్యాయామశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు జిల్లాల బెంచ్‌ప్రెస్ పోటీల్లో ఎస్ శ్రావ్య 30 కేజీల విభాగంలో ప్రథమ స్థానం, కావ్య, బీ తరుణి రూ. 25 కేజీల విభాగంలో ద్వితీయ స్థానాలు సాధించారు.

## దుర్గాదేవి మండపం వద్ద అన్నదానం..


దుర్గాదేవి వద్ద పూజలు చేస్తున్న నాయకులు

డోర్నకల్, అక్టోబర్ 18 : అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ అన్నారు. బుధవారం ఉయ్యాలవాడలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవ మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేసి, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. శ్రీ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షం రెడ్డి, ఎంపీటీసీ నున్న మల్లికార్జున్, సర్పంచ్ నున్న జయలక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు సత్తి రెడ్డి, సతీశ్‌కుమార్ గౌడ్, సంతోష్ జగన్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షితమైన ప్రయాణం

తొర్రూరు, అక్టోబర్ 18 : ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత, సుఖవంతమైన ప్రయాణం పొందవచ్చని తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కే పరిమళ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసారం తొర్రూరు డిపో పరిధిలో దసరా పండుగ సందర్భంగా నేటి నుంచి ఈ నెల 30 వరకు తొర్రూరు బస్టాండ్, తిరుమలగిరి, ఉప్పల్ పాయింట్ వద్ద లక్కీ డ్రా బాక్స్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రీజియన్ పరిధిలో లక్కీ డ్రా ద్వారా ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా రూ.9900 విలువ గల బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీనిబట్టి అదనపు బస్ సర్వీసులు నడుపుతామన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌నకు శిక్షణ

తొర్రూరు, అక్టోబర్ 18 : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ సాధన కోసం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ టీ రవీంద్ర తెలిపారు. తొర్రూరులోని నితిన్ భవన్ ఆవరణలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కీలకమైన సూచనలు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులకు వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వారి ఉన్నత విద్య కోసం నాలుగేళ్ల పాటు రూ.60 వేలు స్కాలర్‌షిప్ రూపంలో సమకూరుతాయని చెప్పారు. డిసెంబర్‌లో నిర్వహించే ప్రవేశ పరీక్ష నాటికి శిక్షణ పొందిన విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ ఉంటుందని, స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులకు మంచి గౌరవం దక్కుతుందని, పాఠశాలకు మంచి పేరు వస్తుందని చెప్పారు. ఈ శిబిరంలో విద్యార్థులకు లీడర్‌షిప్, వారి అభిరుచులకు తగ్గటు కోలాటం, పాటలు, వివిధ రంగాల్లో వారి నైపుణ్యం ప్రాతిపదికన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిబిరంలో విద్యార్థులకు భోజనం, పుస్తకాల కోసం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ గంట రవీందర్‌తో పాటు మరికొంత మంది దాతలు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధిలో డోర్నకల్ ఆదర్శం

చిన్న గూడూరు, అక్టోంబర్ 18: ప్రతి పల్లెకు పక్క రోడ్లు ఇంటింటికి తాగునీరు అందించి అభివృద్ధిలో డోర్నకల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపినట్లు ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. నియోజకవర్గంలోని మరిపెడకు చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చేతుల మిదుగా బీఫాం అందుకున్న రెడ్యానాయక్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న తనకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎంపీపీ అరుణ రాంబాబు, జడ్పీటీసీ శారదారవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.


చిన్న గూడూరు : ఎమ్మెల్యే రెడ్యాను కలిసిన ఎంపీపీ, జడ్పీటీసీ, నాయకులు

## వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

గార్ల, అక్టోబర్ 18 : మండల పరిధిలోని మర్రిగూడెంలోని వేట వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీని బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం 1,74,598 సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి నందనం కవిత, పర్యవేక్షణ అధికారి భిక్షంచారి, ఆలయ కమిటీ చైర్మన్ అమర చందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయం


మాట్లాడుతున్న వెంకట్రామయ్య

పెద్దవంగర, అక్టోబర్ 18 : కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రచారాల పేరుతో ప్రజలకు తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, వారికి ప్రజలే బుద్ధి చెప్పుతారని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీఆర్‌ఎస్ మండల నాయకులు పసులేటి వెంకట్రామయ్య అన్నారు. బుధవారం చిట్యాల, బొమ్మకల్లు గ్రామాల్లో వారు వేర్వేరుగా మాట్లాడుతూ.. కొంత మంది నాయకులు గ్రామాల్లో చేసిన అభివృద్ధిపై సరైన అవగాహన లేని, అజ్ఞానులు తప్పుడు మాటలు చెప్పితే ప్రజలే బుద్ధి చెప్పుతారన్నారు. ఎన్నో విధాలా గ్రామాలను అభివృద్ధి చేస్తుంటే.. అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టాలని చూడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు చైతన్యవంతులని ఎవరికీ ఓటు వే యాలో ప్రజలకు అంతా తెలుసన్నారు. అలాగే చిట్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొయ్యాడ రామచంద్రు బీఆర్‌ఎస్‌లో చేరడంతో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్య పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గంగాధర్‌యాదవ్, సమ్మయ రవి, పరమేశ్, యాకయ్య, సుదర్శన్, సోమన్న పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగ చార్జీలు ఆన్‌లైన్‌లో చెల్లించాలి

### ఎస్‌ఈ నరేశ్

తొర్రూరు, అక్టోబర్ 18 : వినియోగదారులందరూ విద్యుత్ వినియోగ చార్జీలు ఆన్‌లైన్‌లో తమ బిల్లులను చెల్లించాలని సూపరిండెంట్ ఆఫ్ విద్యుత్ అధికారి నరేశ్ సూచించారు. బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో విద్యుత్ వినియోగ బిల్లుల చెల్లింపుల్లో భాగంగా గ్రామంలో వినియోగదారులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా ల్లో నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి విద్యుత్ అధికారులు కృషి చేస్తున్నారని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు. అధికారులు వచ్చి బిల్లులు అడిగే దానికంటే ముందే తమ యొక్క మొబైల్ ఫోన్లలో ఆన్‌లైన్ చెల్లింపులు చేసి, తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు. జడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, సర్పంచ్ ఎం రవీంద్రాచారి, ఎంపీటీసీ ఎం మాధవి రమేశ్, డీఈ మధుసూదన్, ఏఈ వంశీ, ఎస్‌ఏవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**బయ్యారంలో..**

బయ్యారం: విద్యుద్ వినిమోగదారులు తమ విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో చెల్లించాలని ఏడీఈ రమేశ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ అన్‌లైన్ చల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొత్తపేట ఏఈ సుమన్, సబ్ ఇంజినీర్ సందీప్ పాల్గొన్నారు.

**మరిపెడలో అన్‌లైన్ చెల్లింపులపై అవగాహన ..**

మరిపెడ: విద్యుత్ వినియోగదారులు ప్రయాణభారం లేకుండా అన్‌లైన్ విధానం ద్వారా కరెంట్ వినియోగ బిల్లుల చెల్లింపుపై బుధవారం మున్సిపల్ కేంద్రలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిబ్బంది బిక్కూనాయక్, తరుణ, నాగమల్లు పాల్గొన్నారు.


తొర్రూరు : విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఈ నరేశ్

**కరెంట్ బిల్లులు డిజిటల్ యాప్‌లో చెల్లించాలి**

నర్సింహులపేట: విద్యుత్ వినియోగదారులు బిల్లులు డిజిటల్ విధానంలో చెల్లించాలని ట్రాన్స్‌కో ఎస్‌ఈ నరేశ్ సూచించారు. బుధవారం మండలకేంద్రంలో విద్యుత్ వినియోగదారులకు వివిధ య్యాప్‌లో విద్యుత్ బిల్లుల చెల్లిపు విధానాన్ని వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంతో ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్, ఏఈ ఆర్ పాండు, లైన్‌ఇన్‌స్పెక్టర్ కిషన్, లైన్‌మేన్ మంగిలాల్, సిబ్బంది ఉన్నారు.